# కాంగ్రెస్ హయాంలో భ్రూణ హత్యలు

- బీఆర్ఎస్‌తోనే మహిళా సంక్షేమం
- 50ఏళ్ల పాలనలో కాంగ్రెస్ చేసింది ఏమిటి?
- ములుగు పర్యటన ముందు రాహుల్ ఆత్మ విమర్శ చేసుకోవాలి
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి
- కాంగ్రెస్ సీఎం అభ్యర్థి ఎవరో రామప్ప వేదికగా ప్రకటించాలి
- రాష్ట్ర రెడ్కో చైర్మన్ ఏరువ సతీశ్‌రెడ్డి

ములుగు, అక్టోబర్ 17 (నమస్తే తెలంగాణ): ఉమ్మడి రాష్ట్రంలో మహిళా సంక్షేమాన్ని గాలికి వదిలేసి ప్రజలను అష్టకష్టాలకు గురి చేసిన కాంగ్రెస్ అసమర్థ పాలన కారణంగా ఆ నాడు భ్రూణ హత్యలు నిత్యం కొనసాగగా కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేయడమే కాకుండా భ్రూణ హత్యలు లేకుండా చేసిందని జడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో రెడ్కో చైర్మన్ వై సతీశ్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ముందుగా సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మెనిఫెస్టో మినీ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ మహిళా డిక్లరేషన్ పేరుతో నేడు ములుగు జిల్లాలో పర్యటించనున్న కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ వారి పార్టీ 50 ఏళ్ల పాలనలో మహిళా సంక్షేమానికి చేసింది ఏమిటో చెప్పాలన్నారు. రాష్ట్రంలోని పోడు రైతులకు పట్టాలు అందించే క్రమంలో ఆ నాటి కాంగ్రెస్ ప్రభుత్వం 2005లో రూపొందించిన అటవీ హక్కుల చట్టంలోని పొంతన లేని నిబంధనలతో పట్టాల జారీలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. సీతక్క రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ములుగు ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం చేసింది ఏమీలేదన్నారు. గిరిజన బిడ్డగా పోడు కష్టాలను తాను కళ్లారా చూశానని తెలిపారు. పట్టాల కోసం రైతులు ఆందోళన చేస్తే తుపాకీ తూటాలతో కాల్చి చంపిన చరిత్ర కాంగ్రెస్‌కు ఉందని గుర్తు చేశారు. గిరిజనులు సాగు చేసుకొని కడుపు నిండా తినకుండా చేసిన ఆ పార్టీ నేడు ఓట్లు అడిగేందుకు ఏం ముఖం పెట్టుకొని గ్రామాల్లోకి వెళ్తుందో ప్రజలకు చెప్పాలన్నారు. సాగుదారులను యజమానులను చేసింది సీఎం కేసీఆర్ అని తెలిపారు. కాంగ్రెస్ విధానం ప్రస్తుతం స్కాంగ్రెస్‌లా కొనసాగుతుందని, హైదరాబాద్ టూ ఢిల్లీ వయా బెంగళూరు మీదుగా సాగుతుందని తెలిపారు. బీఆర్ఎస్ పథకాలను ప్రజలకు అందకుండా కాంగ్రెస్ నాయకులు కుట్రలు చేస్తున్నారని అన్నారు. దళితుల, బీసీల సంక్షేమాన్ని ఏ నాడు పట్టించుకోని ఆ పార్టీ నేడు తెలంగాణ ప్రభుత్వం దళితులు, బీసీల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను చూసి ఓర్వలేక పోతుందని తెలిపారు. దీనికి నిదర్శనం ఇటీవల పథకాలను నిలుపుదల చేయాలని సీతక్క కోర్టులో కేసు వేయడమేనని తెలిపారు. పేద ప్రజలు బాగు పడితే చూసి ఓర్వలేనితనం సీతక్కకు ఉందని అన్నారు. ప్రభుత్వ పథకాలు పార్టీ నాయకులకే అందిస్తున్నారని సీతక్క నీలాపనిందలు వేస్తున్నారని, తొలి విడుత దళిత బంధులో ఆమె ఎవరికి పథకాలు అందించిందో మేడారం సమ్మక్క గద్దె వద్ద కానీ, ఆది దేవత గట్టమ్మ వద్ద గానీ బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ హయాంలో అర్హులకే ప్రభుత్వ పథకాలు వర్తిస్తున్నాయన్నారు. ములుగు నియోజకవర్గంలో 10వేల మందికి కల్యాణలక్ష్మి పథకం అమలు అయిందని, సీతక్క లబ్ధిదారుల వద్దకు వెళ్లి పథకం అందించిన క్రమంలో బీఆర్ఎస్ చేసిన అవినీతి ఏమైనా ఉందా అని నిరూపించాలని తెలిపారు. లేకపోతే సీతక్క, ఆమె అనుచరులు చేసిన అవినీతిని బయట పెట్టేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. మాట్లాడితే ములుగు ప్రాంతంలో సమస్యలు ఉన్నాయని చెప్పే సీతక్క రెండు సార్లు ఎమ్మెల్యేగా ఉండి ఆ సమస్యను ఎందుకు పరిష్కరించలేదో ప్రజలకు వివరించాలన్నారు. సీతక్క సమస్యలను పట్టించుకుంటే నేడు ఆ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేది కాదని, అసమర్థ ఎమ్మెల్యే కారణంగా ములుగు ప్రాంతంపై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించి అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలిపారన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రకటించిన 6 గ్యారెంటీలు పక్కనే అధికారంలో ఉన్న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో అమల అవుతున్నాయా..? అనేది ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. మాయ మాటలకు కేరాఫ్ కాంగ్రెస్ అని, ప్రజలు వారి మాటలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. చెప్పింది చేసి చూపించే సీఎం కేసీఆర్ తనను ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిపారని అన్నారు. బీఆర్ఎస్ పథకాలను కాపీ కొట్టిన కాంగ్రెస్ నాయకులు సీఎం కేసీఆర్ విడుదల చేసిన మేనిఫెస్టోను చూసి బెంబేలెత్తి పోతున్నారని తెలిపారు. ప్రజలకు సేవ చేయాలనే మంచి ఆలోచనతో బీఆర్ఎస్ విడుదల చేసిన మ్యానిఫెస్టోతోనే తన విజయం ములుగు నియోజకవర్గంలో ఖాయమైందని అన్నారు. తనకు భారీ మెజార్టీ పొందేలా నియోజకవర్గ ఓటర్లు ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేయాలని నాగజ్యోతి అభ్యర్థించారు.


మాట్లాడుతున్న ములుగు అభ్యర్థి నాగజ్యోతి, పక్కన రెడ్కో చైర్మన్ సతీశ్‌రెడ్డి, గోవింద్‌నాయక్

**ఆరు గ్యారెంటీలను అమలు చేసే నేత ఎవరో చెప్పాలి**

**– రెడ్కో చైర్మన్ ఏరువ సతీశ్‌రెడ్డి**

6 గ్యారెంటీల పేరుతో ప్రజల ముందుకు ఓట్లు అడిగేందుకు వస్తున్న కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ రామప్ప వేదికగా వాటిని అమలు చేసే కాంగ్రెస్ సీఎం అభ్యర్థి ఎవరో ప్రకటించాలని రెడ్కో చైర్మన్ ఏరువ సతీశ్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ హామీలను అమలు చేసే నాయకుడే లేడన్నారు. కాంగ్రెస్ తప్పిదారిన అధికారంలోకి వస్తే గ్యారెంటీల మాట ఏమో కానీ మూడు స్కీమ్‌లు కాదు కదా మూడు స్కామ్‌లు మాత్రం కచ్చితంగా జరుగుతాయని తెలిపారు. జాతీయ పార్టీకి చెందిన రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో ప్రతిపక్ష నాయకుడిగా ఉండి ఏ నాడు కూడా తెలంగాణ సమస్యలపై గళం ఎత్తలేదన్నారు. మేడారం మహా జాతరకు జాతీయ హోదా, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని నిలదీయలేదని అన్నారు. యునెస్కో గుర్తింపులో కూడా కాంగ్రెస్ తరుపున ఎలాంటి కృషి చేయలేదన్నారు. సీఎం కేసీఆర్‌తో పాటు ఎంపీలు సంతోష్‌కుమార్, మాలోత్ కవిత, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధుల కృషి ఎంతో ఉందన్నారు. రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో గిరిజన యూనివర్సిటీపై స్పందించి ఉంటే రాష్ట్రంలో 9ఏళ్ల క్రితమే గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు అయ్యి రాష్ట్ర విద్యార్థులకు ఎంతో ఉపయోగం ఉండేదన్నారు. ఈ ప్రాంత సమస్యలపై అవగాహన లేని రాహుల్ గాంధీకి ఇక్కడ పర్యటించే నైతిక హక్కు, అర్హత లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ టికెట్లను అమ్ముకున్న రేవంత్‌రెడ్డి ప్రజాదరణ కోల్పోయి చిల్లర రాజకీయాలకు తెరలేపుతున్నారన్నారు. ములుగు నియోజకవర్గ అభ్యర్థిగా పేదింటి ఆడబిడ్డ నాగజ్యోతిని ఎంపిక చేసిన సీఎం కేసీఆర్ నెల రోజుల ముందుగానే రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు అభ్యర్థులను ఎంపిక చేశారని తెలిపారు. సీఎం కేసీఆర్ విడుదల చేసిన మ్యానిఫెస్టోతో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ 100సీట్లు గెలుపొందడం ఖాయమని తేలిందని అన్నారు. అనంతరం గ్రంథాలయ చైర్మన్ గోవింద్‌నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంతో పాటు ములుగు ప్రాంతాన్ని ఎవరూ ఊహించని విధంగా అభివృద్ధి చేసింది సీఎం కేసీఆర్ అని అన్నారు. గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ కల్పించి అమలు చేస్తున్న దేశంలో ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. మాట్లాడితే సీతక్క తాను అసెంబ్లీలో చర్చిస్తేనే అభివృద్ధి జరిగిందని అనడం విడ్డూరంగా ఉందని తెలిపారు. సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్, మాజీ ఎంపీపీ డోలి రమేష్, ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య, బీఆర్ఎస్ నాయకులు అజ్మీరా ధరమ్‌సింగ్, పోడెం కృష్ణప్రసాద్, భూక్య దేవ్‌సింగ్, వేముల బిక్షపతి, సానికొమ్ము రమేశ్‌రెడ్డి, వీర్ల వెంకన్న, బైకాని ఓదేలు, గడ్డమీది భాస్కర్, గరిగె రఘు, కాకి పురుషోత్తం, దొడ్డిపెల్లి రఘుపతి, కోగిల మహేష్, గజ్జి నగేష్, లింగమూర్తి, శ్రీనివాస్, కుమార్ ఉన్నారు.

# ఆదరించండి.. అభివృద్ధిని కొనసాగిస్తా..

- బీఆర్ఎస్‌ది ఆచరణ యోగ్యమైన మేనిఫెస్టో
- భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి
- చిట్యాల మండలంలో ఎన్నికల ప్రచారం

జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 17(నమస్తే తెలంగాణ) : అసెంబ్లీ ఎన్నికల్లో తనను మరోసారి ఆశీర్వదిస్తే అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తానని బీఆర్ఎస్ భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన చిట్యాల మండలంలోని వెంచరామి, అందుకుతండ, చైన్‌పాక, నైన్‌పాక, వరికోల్‌పల్లి, జడల్‌పేట, బావుసింగ్‌పల్లి, గోపాలపురం, ఒడితల, దూత్‌పల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వెంచరామి, అందుకుతండ, చైన్‌పాక, వరికోల్‌పల్లి, నైన్‌పాక గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు, ముఖ్యనేతలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. గ్రామాల్లో వాడవాడా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ప్రతిపక్షాలు ఆచరణకు సాధ్యం కాని హామీలిస్తూ ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాయన్నారు. సీఎం కేసీఆర్ విడుదల చేసిన మేనిఫెస్టో ఆచరణ యోగ్యంగా ఉందని, ప్రతి హామీని కేసీఆర్ నెరవేరుస్తారని, ఇందుకు మీ అండ కావాలని అన్నారు. కార్యకర్తలు గడపగడపకూ వెళ్లి ప్రజలకు వివరించాలని కోరారు. ఒక్క ఓటుతో ఐదేళ్లు కోట్లాది రూపాయలతో భూపాలపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని, మరో అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందంజలో నిలుపుతానన్నారు. సానుభూతితో ప్రతిపక్షాలకు ఓటు వేస్తే అభివృద్ధి ఆగిపోతుందని గుర్తు చేశారు. పనిచేసే వారికే పట్టం కట్టండి, అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లే అవకాశం ఇవ్వండని అభ్యర్థించారు. కేసీఆర్ ఇచ్చిన మేనిఫెస్టోలో కేసీఆర్ బీమా, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపుతో ప్రతి ఇంటికి ధీమా, సౌభాగ్య లక్ష్మీతో ప్రతి మహిళకు కేసీఆర్ అన్నగా, తెలంగాణ అన్నపూర్ణతో పేదలకు సన్నబియ్యం అందజేయడం, పింఛన్లు, రైతుబంధు పెంపుతో రైతులకు కొండంత ధైర్యం నింపడం, అగ్రవర్ణ పేద విద్యార్థులకు గురుకులాలతో అత్యుత్తమ విద్యను అందించడం, అసైన్డ్ భూములపై ఆంక్షలు ఎత్తివేతకు చర్యలకు బలహీనవర్గాలను ఆదుకునే మేనిఫెస్టో ఇది అన్నారు. ఇది బీఆర్ఎస్ మేనిఫెస్టో మాత్రమే కాదని, ప్రజల మేనిఫెస్టో అన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోతో ప్రజలు సంబురాల్లో మునిగితేలితే ప్రతిపక్షాలు మాత్రం నైరాశ్యంలో ఉన్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ కొట్టబోతున్నదని, రికార్డు సృష్టించబోతుందని స్పష్టం చేశారు.


వరికోల్‌పల్లి గ్రామంలో ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

**కాంగ్రెస్ నుంచి 200మంది చేరిక**

చిట్యాల మండలంలోని వెంచరామి, అందుకుతండ, నైన్‌పాక, జడల్‌పేట, వరికోల్‌పల్లి గ్రామాల నుంచి సుమారు 200 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గండ్ర గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ రెండు నెలలు పార్టీ కోసం పనిచేయండి ,రాబోయే ఐదేళ్లు మీ కోసం నేను పనిచేస్తానని చెప్పారు. కార్యక్రమంలో జడ్పీటీసీలు గొర్రె సాగర్, పులి తిరుపతిరెడ్డి, ఎంపీపీ వినోద, వీరారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్, సర్పంచులు సిద్ధాంతి భాస్కర్, కచ్చు మల్లేశ్, తొట్ల లక్ష్మీఅయిలయ్య, కామిడి రత్నాకర్‌రెడ్డి, పులి వెంకటేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED

jobs Apply Now!

★GNM నర్సులు, అనుభవం గల LAB టెక్నిషియన్స్ & OT అసిస్టెంట్స్ కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2PM
NTW-0305

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్దుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం-16k to 18k ఏజెంట్ కమిషన్ 6k, Ph: 9640468899, 9640258899.
NT-320252

HMDA అప్రూవ్డ్ ప్లాట్లు

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

CHANGE OF NAME

★I, FARHATH YASMEEN W/O. MOHAMMED RAFEEQ PASHA, R/o. 3-1-243/6/1, Kakatiya Colony Near Reliance Smart, Alankar Junction Hanamkonda District - 506 001, T.S. have changed my Daughter name as FAIQA (Old Name) to MEHWISH NAAZ (New Name).
NTW-00

CHANGE OF NAME

★I, ALMIN ABUWANI, S/o. Madat Ali Abuwani, H.No. 8-8-54, Khojamohalla, GR Gutta, Near Jamat Khana, Warangal-506 002, Changed My Name from ALMIN ABUWANI to ALMIN MADAT ALI ABUWANI for all future purposes.
NT-6224

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
| --- | --- |
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565